క్లుప్తంగా

భైరవేశ్వరునికి ప్రత్యేక మేకపాటి పూజలు



భైరవకోనలో ప్రత్యేక పూజలు చేస్తున్న రాజగోపాల్‌రెడ్డి దంపతులు

ఉదయగిరి: భైరవకోనలోని భైరవేశ్వరుడికి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఏకశిలలో కొలువైవున్న భైరవేశ్వరుడిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామి వారికి అభిషేకాలు చేయించారు. అనంతరం సిద్ధేశ్వరంలో ఉన్న ఘటిక సిద్ధేశ్వరస్వామిని దర్శించుకున్నారు. ఉదయగిరి మండలం లింగాలదొనలోని సిద్ధేశ్వర స్వామి ఆలయ ప్రవేశం వద్ద దాత బలరామిరెడ్డి నిర్మించిన ముఖద్వారాన్ని రాజగోపాల్‌రెడ్డి ప్రారంభించారు. ఆయనతో పాటు సీతారామపురం జెడ్పీటీసీ చెరుకుపల్లి రమణారెడ్డి, పార్టీ అధ్యక్షుడు చింతంరెడ్డి సుబ్బారెడ్డి, కల్లూరి కృష్ణారెడ్డి, కల్లూరి రమణారెడ్డి, మేకపాటి మణిమంజరి, బసిరెడ్డి కృష్ణారెడ్డి, తదితరులున్నారు.

శివయ్య సేవలో విక్రమ్‌రెడ్డి



ఆత్మకూరు: శివాలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి

ఆత్మకూరు: ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి ఆత్మకూరు శివాలయంలో జరిగిన పూజల్లో పాల్గొన్నారు. ఆయనకు ఆలయ మర్యాదలతో అర్చకులు స్వాగతం పలికి ప్రత్యేక పూజల అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆయన వెంట బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి, పట్టణ పార్టీ నాయకులు అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి, సీహెచ్ ఆదిశేషయ్య, ఐవీ రమణారెడ్డి, నోటి వినయ్‌కుమార్‌రెడ్డి, కలాం, సాధిక్ హుస్సేన్ పాల్గొన్నారు.

'సిద్ధం' సభను జయప్రదం చేద్దాం

- రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి షేక్ షౌకాత్ అలీ

అనుమసముద్రంపేట: ఈ నెల 10వ తేదీ పల్నాడు జిల్లా అద్దంకి నియోజకవర్గం మేదరమెట్లలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించే సిద్ధం సభకు మైనార్టీలందరూ హాజరై జయప్రదం చేయాలని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి షేక్ షౌకత్ అలీ కోరారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా బాపట్ల జిల్లా మేదరమెట్లలో జరిగే సభను జయప్రదం చేసేందుకు తరలి రావాలన్నారు. ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి ఆదేశాల మేరకు నియోజకవర్గ నలుమూలల నుంచి సుమారు 10 వేల మంది జగనన్న పిలుపు మేరకు సిద్ధం సభకు హాజరవుతున్నారని కోరారు.

కలుగోళమ్మకు కుంకుమ పూజ



పూజల్లో ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి, మన్నెమాల సుకుమార్‌రెడ్డి

కావలి: ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి మూడోసారి కూడా అత్యధిక మెజారిటీతో హ్యాట్రిక్ విజయం సాధించాలని, వేణుంబాక విజయసాయిరెడ్డి నెల్లూరు ఎంపీగా గెలుపొందాలని అభిమానులు, స్నేహితులు, వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, సంక్షేమ పథకాల లబ్ధిదారులు కావలి గ్రామదేవత కలుగోళమ్మకు శుక్రవారం కుంకుమ పూజ నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ నేత జనిగర్ల మహేంద్రయాదవ్ ఆధ్వర్యంలో అమ్మవారి కుంకుమ పూజకు పాతూరు నుంచి కలుగోళమ్మ ఆలయం వరకు భారీగా భక్తులు పోటెత్తారు. పాతూరు కూడలి నుంచి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, పార్టీ కందుకూరు ఎన్నికల పరిశీలకుడు మన్నెమాల సుకుమార్‌రెడ్డి మహిళలు, భక్తులతో కలిసి వచ్చి అమ్మ వారికి పసుపు, కుంకుమ సమర్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నేతలు కనుమర్లపూడి వెంకట నారాయణ, వేముల చెన్నకేశవులు నాయుడు, మండలి కృష్ణారావు, షాహుల్, పుత్తూరు నాగాచారి, ద్రోణాదుల వెంకట్రావు పాల్గొన్నారు.

ఉదయగిరి పరిశీలకుడిగా బొమ్మిరెడ్డి



ఆత్మకూరు: ఉదయగిరి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ పరిశీలకుడిగా జెడ్పీ మాజీ చైర్మన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్ర రెడ్డిని నియమిస్తూ శుక్రవారం రాష్ట్ర పార్టీ కార్యాలయం నుంచి ఆదేశాలు వెలువడ్డాయి.

విగ్రహాల ఏర్పాటుకు రూ.2.50 లక్షల విరాళం



దుత్తలూరు: సీతారామపురంలో మహనీయుల విగ్రహాల ఏర్పాటుకు యువ నాయకుడు మేకపాటి అభినవ్‌రెడ్డి శుక్రవారం రూ.2.50 లక్షల విరాళం అందజేశారు. విగ్రహ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ కలివెల ఎలీషాకుమార్ నగదు అందుకున్నారు.

జగమంతా శివోహం

ముల్లోకాలను ఏలేటి ముక్కంటికి ప్రీతికరమైన మహాశివరాత్రి విశేషంగా జగమంతా హర హర మహాదేవ శంభో శంకరా నామస్మరణతో మార్మోగించింది. జిల్లాలో ప్రాశస్త్యమైన శైవ క్షేత్రాలు, నీలకంఠుడు కొలువైన ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. వేకువ జాము నుంచే పంచామృతాలు, సుగంధ పరిమళ ద్రవ్యాలు, జలధారాలతో జలాధరుడికి అభిషేకాలు నిర్వహించారు. సర్వాంతర్యామిగా కొలువైన రుద్రుడిని పిల్లల నుంచి పెద్దల వరకు ఉపవాస దీక్షలు, జాగరణలతో భక్తిప్రపత్తులతో పూజించారు. పరమేశ్వరుడి దర్శనానికి బారులు తీరారు.

- హరహర మహాదేవ శంభో శంకరా
- ముక్కంటి నామస్మరణతో మార్మోగిన శైవక్షేత్రాలు
- అంగరంగ వైభవంగా కల్యాణాలు, పూజలు



ఆత్మకూరు: శివపార్వతుల కల్యాణంలో పాల్గొన్న భక్తులు



ఆత్మకూరు: శివాలయంలో శివపార్వతుల కల్యాణం నిర్వహిస్తున్న దృశ్యం

ఆత్మకూరు: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం పట్టణంలోని అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర ఆలయం, కాశీనాయన ఆశ్రమంలోని దుర్గా మల్లేశ్వరస్వామి ఆలయంలో వేకువజామునే విశేష అభిషేకాలు, పూజలు నిర్వహించారు. అర్చకులు మేళ్ల చెరువు శివకుమారశర్మ మహాశివుడికి విశేష ద్రవ్యాలతో ఏకాదశ రుద్రాభిషేకాలు, శివసహస్రనామ పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక శివలింగానికి భక్తులతో సామూహికంగా క్షీరం, పెన్నానది జలాలతో అభిషేకాలు చేయించారు. అన్నపూర్ణాదేవికి కుంకుమార్చన నిర్వహించారు. 11.30 గంటల నుంచి శివపార్వతుల కల్యాణం శాస్త్రోక్తంగా, కల్యాణ ఘట్టాలను వివరిస్తూ నిర్వహించారు. ఉభయకర్తలుగా జెడ్పీ మాజీ చైర్మన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్ర రెడ్డి-కవిత దంపతులు, కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఆలయ నిర్వాహకులు అన్న ప్రసాద వితరణ చేశారు. కాశీనాయన ఆశ్రమంలోని దుర్గామల్లేశ్వర స్వామి ఆలయంలో ఉదయం 11 గంటలకు దుర్గామల్లేశ్వర, పార్వతిదేవి కల్యాణం వైభవంగా నిర్వహించారు. వేలాది మంది భక్తులకు షడ్రసోపేతంగా వివిధ పదార్థాలతో అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. ఆశ్రమ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసింది. బైపాస్ రోడ్డులోని వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు. శివపార్వతుల కల్యాణం నిర్వహించారు. అన్నదానం చేశారు. నిర్వాహకులు ఎం చెంచురత్నం, తదితరులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

శైవ క్షేత్రాలకు పోటెత్తిన భక్తులు

ఉదయగిరి: మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా నియోజకవర్గంలోని పలు శైవక్షేత్రాలు శుక్రవారం హరినామస్మరణతో మార్మోగాయి. వేకువజాము నుంచే హరిహరుడి భక్తులు దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. భైరవకోనలోని కాలభైరేశ్వరుడి దర్శనానికి వేలాది మంది భక్తులు తరలిరావడంతో ఆలయ ప్రాంగణం కిక్కిరిసింది. ఆలయ నిర్వాహకులు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని వసతులు ఏర్పాటు చేసి అన్నదానం నిర్వహించారు. సీతారామపురం మండలం ఘటిక సిద్ధేశ్వరంలో సిద్ధేశ్వరుడిని దర్శించుకునేందుకు భక్తులు పోటెత్తారు. రాత్రంతా జాగారం చేశారు. ఉదయగిరి మండలంలోని గండిపాళెం, అప్పసముద్రం, గుడినరవ, లింగాలదొన, యర్రబల్లిగడ్డల్లో కొలువైన శైవ క్షేత్రాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారికి కల్యాణం నిర్వహించారు. ఉదయగిరిలోని శివపార్వతీ దేవాలయంలో సాయంత్రం కల్యాణం నిర్వహించారు.

వింజమూరులో...

వింజమూరులోని శివాలయం, వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయం, చెన్నకేశవస్వామి దేవాలయం, గుర్రప్ప కొండ దేవాలయం, వింజేటమ్మతల్లి దేవాలయాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శివపార్వతులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా దేవాలయాల నిర్వాహకులు భక్తులు అన్ని వసతులు సమకూర్చడంతో పాటు అన్నదానం ఏర్పాటు చేశారు. స్వామి వారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా దేవాలయాల్లో భక్తులు రాత్రి జాగారం చేశారు. శివపార్వతులను వింజమూరు పట్టణంలో ఊరేగించారు.

నీలకంఠేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు

మర్రిపాడు: మండలంలోని చాబోలు సిద్దులకోనలో కొలువైన నీలకంఠేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ప్రాంగణం శివనామస్మరణతో మారుమోగింది. మధ్యాహ్నం భక్తులకు మాజీ ఎంపీ మేకపాటి కుటుంబ సభ్యుల సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

శివనామస్మరణ

జలదంకి: హరహర మహాదేవ శంభోశంకర సదాశివా.. కైలాసవాసా.. పరమేశ్వరా అంటూ భక్తులు శివయ్య నామాన్ని స్మరించారు. శివరాత్రి అంతా శివనామస్మరణతో తరించిపోయారు. శుక్రవారం శివాలయాలు శివపార్వతులకు భక్తిశ్రద్ధలతో పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. మండలంలోని బ్రాహ్మణక్రాక, జలదంకి, చిన్నక్రాక, చామదల, గట్టుపల్లి, హనుమకొండపాళెం తదితర శివాలయాలు భక్తుల తాకిడితో కిటకిటలాడాయి. ఆలయాల్లో స్వామి వారికి అంకురార్పణ, రుద్రాభిషేకం, గ్రామోత్సవం, తెప్పోత్సవంలను సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. వివిధ ఆలయాల్లో శివపార్వతుల కల్యాణాన్ని కనుల పండువగా నిర్వహించారు. ప్రతి ఆలయంలో భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలతో భక్తులు జాగారం చేశారు. బ్రాహ్మణక్రాక శివాలయంలో ఉభయకర్తగా వ్యవహరించిన మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో తెప్పోత్సవం, ఆలయ చైర్మన్ గొట్టిగుండాల మాధవరెడ్డి ఆధ్వర్యంలో విశేష పూజలు జరిగాయి. జలదంకి జానకీ రామలింగేశ్వరస్వామి ఆలయంలో సచివాలయాల మండల కన్వీనర్ తిప్పారెడ్డి ఇందిరమ్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

మార్మోగిన శివనామస్మరణ

కొండాపురం: మహాశివరాత్రిని పురస్కరించుకుని మండలంలోని పలు గ్రామాల్లోని శివాలయాల్లో శివనామస్మరణ మార్మోగింది. శుక్రవారం కొమ్మి, జంగాలపల్లి, ఆదిమూర్తిపురం, సాయిపేట, గరిమెనపెంట, కొండాపురం తదితర గ్రామాల్లో శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. అన్నదానం నిర్వహించారు. కొమ్మి గ్రామంలో రాత్రి శివపార్వతుల కల్యాణ మహోత్సవాన్ని సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. అనంతరం గ్రామోత్సవం చేశారు. ఆలయాల వద్ద పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

భక్తులతో శివాలయాల కిటకిట

సోమశిల: ముక్కంటీశ్వరుడు కొలువైన క్షేత్రాలు భక్తులతో కిటకిటలాడాయి. అనంతసాగరం మండలంలోని చిలకలమర్రి మల్లెంకొండేశ్వరస్వామి ఆలయం, సోమశిలలోని సోమేశ్వరాలయం, కామిరెడ్డిపాడు దుర్గమ్మతల్లి ఆలయంలో శివరాత్రిని పురస్కరించుకుని శివాలయాలు, అమ్మవారి ఆలయాలలో పుష్పాలంకరణలు చేసి ప్రత్యేకమైన పూజలు నిర్వహించి పాలపొంగళ్లు పొంగించి స్వాములకు కల్యాణాలు చేశారు. మల్లెంకొండేశ్వర ఆలయం వద్ద వివిధ మండలాల్లో నుంచి భక్తులు తరలివచ్చారు. మధ్యాహ్నం లక్ష్మీనరసింహస్వామి సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు.

భక్తిశ్రద్ధలతో శివరాత్రి వేడుకలు

దుత్తలూరు: మండలంలోని పలు గ్రామాల్లో శివాలయాల్లో శుక్రవారం భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ప్రత్యేకంగా అలంకరించి అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. మండలంలోని దుత్తలూరు శ్రీరామలింగేశ్వర స్వామి, కొత్తపేట, నర్రవాడ, నందిపాడు శివాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

భక్తిశ్రద్ధలతో శివనామస్మరణ

కలిగిరి: మండలంలో మహాశివరాత్రి పర్వదినాన్ని శుక్రవారం భక్తులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. సిద్ధనకొండూరులోని సిద్ధేశ్వరాలయం, కలిగిరిలోని శ్రీపర్వతవర్ధిని నాగమల్లేశ్వరస్వామి ఆలయం, అగ్రహారంలోని శ్రీకాలభైరవస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాల వద్ద అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. సిద్ధనకొండూరులోని సిద్ధేశ్వర స్వామి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపారు. ఆలయ ధర్మకర్త రామభద్రరావు, అర్చకులు సమన్వయకర్త మేకపాటికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి సత్కరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు పాలూరు మాల్యాద్రిరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కాటం రవీంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శివరాత్రి వేడుకలు

చేజర్ల: మండలంలోని శైవక్షేత్రాలు మహా శివరాత్రి సందర్భంగా శుక్రవారం భక్తులతో కిటకిటలాడాయి. ప్రముఖ పుణ్యక్షేత్రం కోటితీర్థంలోని కోటేశ్వరాలయంలో భక్తులు పెన్నానదిలో పవిత్ర స్నానాలు ఆచరించి శివ లింగానికి ప్రత్యేక పూజలు చేశారు. పలు మండలాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు హాజరై శివలింగాన్ని దర్శించుకొన్నారు. మధ్యాహ్నం అన్నదానం నిర్వహించారు. శనివారం స్వామి వారి కల్యాణం నిర్వహించనున్నట్లు ఆలయ పరిరక్షణ కమిటీ చైర్మన్ గోతం మాధవి యాదవ్ తెలిపారు. చేజర్ల శివాలయంలో భక్తులు హాజరై శివుడికి పూజలు నిర్వహించారు.

మారుమోగిన శైవక్షేత్రాలు

సంగం: మండలంలోని శైవక్షేత్రాలు శుక్రవారం హర హర మహాదేవ శంభోశంకరా శివనామస్మరణలతో మారుమోగాయి. తిరుమనకొండ కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయం, త్రివేణీ సంగమం ఒడ్డున కొలువైన సంగమేశ్వరస్వామి ఆలయం, వంగల్లు భీమేశ్వరుడు, దువ్వూరు కోటేశ్వరస్వామి ఆలయాల్లో శివలింగాలకు అభిషేకాలు నిర్వహించారు. కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయంలో అభిషేకంతో పాటు హోమాలు నిర్వహించి పీఠాధిపతి రాజరాజేశ్వరానందస్వామి పూర్ణాహుతి వేశారు. తదుపరి భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

చిరమన శివాలయంలో పూజలు

అనుమసముద్రంపేట: మండలంలోని చిరమనలోని కామాక్షిదేవి సమేత చంద్రమౌళీశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం మహాశివరాత్రిని పురస్కరించుకుని విశేష పూజలు, రుద్రాభిషేకం నిర్వహించారు. ఆలయ పూజారి సురేష్‌స్వామి ఆధ్వర్యంలో శ్రీ స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. చంద్రమౌళీశ్వరస్వామికి పాలు, పెరుగు, నెయ్యి పండ్లతో అభిషేకం చేశారు. సాయంత్రం 7 గంటలకు కల్యాణం అనంతరం రాత్రికి స్వామి అమ్మవారి ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించి గ్రామోత్సవం నిర్వహించారు.



ఆత్మకూరు: ఆత్మకూరు శివాలయంలో విశేష అలంకరణలో మహాశివుడు



ఆత్మకూరు:విశేష అలంకరణలో అన్నపూర్ణా అమ్మవారు



ఉదయగిరి: గండిపాళెంలో స్వామివారికి కల్యాణం నిర్వహిస్తున్న దృశ్యం



వింజమూరులోని గుర్రప్పస్వామికి అభిషేకం నిర్వహిస్తున్న భక్తులు



మర్రిపాడు: సిద్దులకోనలో విశేష పూజలు నిర్వహిస్తున్న దృశ్యం



జలదంకి: బ్రాహ్మణక్రాకలో శివపార్వతులను ప్రత్యేకంగా అలంకరించిన దృశ్యం



సంగం: ప్రత్యేకాలంకరణలో కాశీవిశ్వేశ్వరుడు



చేజర్ల: కోటితీర్థంలో పూజలు చేస్తున్న భక్తులు



కలిగిరి: మేకపాటిని సత్కరిస్తున్న నిర్వాహకులు



దుత్తలూరు: కల్యాణం నిర్వహిస్తున్న దృశ్యం



సోమశిల: చిలకలమర్రిలోని మల్లెంకొండేశ్వర ఆలయంలో విశేష పూజలు

24 గంటలు నిర్విరామంగా విద్యుత్ సరఫరా




భూమి పూజ చేస్తున్న రాజగోపాల్‌రెడ్డి

- మేకపాటి రాజగోపాల్‌రెడ్డి
- విద్యుత్ లైన్ల పునరుద్ధరణకు భూమి పూజ

జలదంకి: మండలంలోని చామదల, కమ్మవారిపాళెం, ఆదిరెడ్డిపాళెం గ్రామాలకు వ్యవసాయం, గృహ వినియోగానికి ఇక నుంచి 24 గంటలు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా అవుతుందని ఉదయగిరి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం చామదల పోలేరమ్మ గుడి వద్ద విద్యుత్ లైన్ల పునరుద్ధరణకు భూమి పూజ నిర్వహించారు. రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ దాదాపు 10 కి.మీ.మేర 11 కేవీ విద్యుత్ లైన్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ విద్యుత్ లైన్ పూర్తయితే చామదల, కమ్మవారిపాళెం పంచాయతీలకు 24 గంటల విద్యుత్ అందుబాటులోకి వస్తుందన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి రైతుల ప్రయోజనార్థం ఈ ప్రాజెక్ట్‌ను అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పొలవల్లి మాలకొండారెడ్డి, సొసైటీ చైర్మన్ కేతిరెడ్డి రవీంద్రరెడ్డి, చామదల సర్పంచ్ పలుకూరి సీతారామమ్మ, ఎంపీటీసీ దేవరపల్లి విజయ్‌రెడ్డి, నాయకులు, వంటేరు లక్ష్మీనరసారెడ్డి, చేవూరు శ్రీనివాసులరెడ్డి, వంటేరు హజరత్‌రెడ్డి, పిడుగు విజయ్ కుమార్, గునపాటి నరసింహారెడ్డి, బోడిమండ్ల కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అదుపు తప్పిన లారీ

- నాలుగు ద్విచక్ర వాహనాలు, ఒక ఆటో ధ్వంసం
- డ్రైవర్ చాకచక్యంతో త్రుటిలో తప్పిన ప్రాణాపాయం



లారీ కింద పడి ధ్వంసమైన ద్విచక్ర వాహనాలు

ఆత్మకూరు: ఓ వైపు శివాలయం వద్ద శివరాత్రి సందర్భంగా వాహనాలు రోడ్డు పక్కన నిలిపి భక్తులు దర్శనం కోసం కిక్కిరిసిన క్రమంలో అదే రోడ్డులో వస్తున్న ఓ భారీ లారీ అదుపు తప్పడంతో డ్రైవర్ చాకచక్యంగా నిలిపి ఉన్న వాహనాల వైపు మళ్లించడంతో ద్విచక్ర వాహనాలు, ఓ ఆటో ధ్వంసం అయ్యాయి. ఈ సంఘటన పట్టణంలో శుక్రవారం రాత్రి జరిగింది. అధిక లోడ్‌తో ఉన్న లారీ చేజర్ల నుంచి ఆత్మకూరులోకి శివాలయం మీదుగా వస్తోంది. ఆ సమయంలో రోడ్డు పైన భక్తులు కిక్కిరిసి ఉన్నారు. ద్విచక్ర వాహనాలు, కార్లు, ఆటోలు ఆ మార్గంలోనే తిరుగుతున్నాయి. దీంతో లోడ్ లారీకి ఎదురుగా ఓ కారు వచ్చింది. దీంతో దారి ఇవ్వాలని కారు డ్రైవర్, లారీ డ్రైవర్‌తో వాదులాడాడు. ఆ వాదన పెద్దదై కారు డ్రైవర్ లారీ డ్రైవర్‌పై దాడి చేసి కొట్టాడు. దీంతో లారీ డ్రైవర్ స్టీరింగ్‌ను వదిలేయాల్సిన పరిస్థితి నెలకొంది. లారీ అదుపుతప్పి వెనుక ఉన్న వాలు ప్రాంతంలోకి వెళ్లింది. అప్రమత్తమైన లారీ డ్రైవర్ మనుషులను తప్పించే క్రమంలో సమీపంలో ఉన్న ఖాళీ ప్రాంతంలో ద్విచక్ర వాహనాలు పార్కింగ్ చేసి ఉండడంతో మనుషులను తప్పించేందుకు లారీని అటు వైపు మళ్లించాడు. ఈ గొడవకు కారణమైన కారు డ్రైవర్ తన వాహనాన్ని వెనుకకు మళ్లించి వాహనంతో సహా పరారయ్యాడు.

జువ్వలదిన్నెలో ఇరువర్గాల మధ్య ఘర్షణ

బిట్రగుంట: బోగోలు మండలం జువ్వలదిన్నె ఇరువర్గాల మధ్య నెలకొన్న వివాదం చినికిచినికి గాలివానగా మారడంతో శుక్రవారం ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. పోలీసుల కథనం మేరకు.. జువ్వలదిన్నె ఎస్సీ కాలనీ తూర్పు వీధిలో సీసీ రోడ్డు మంజూరు కాగా, అదే వీధికి చెందిన వీఆర్‌ఏ, టీడీపీ వర్గీయుడు దుగ్గిరాల పెనుగొండయ్య ముళ్ల కంపలు వేసి ఉన్నాడు. ఈక్రమంలో కంప తొలగించేందుకు గ్రామ వలంటీర్ పచ్చా వెంకటరావు, తన తండ్రి రమేష్, మరికొంత మందిని సాయంగా తీసుకుని వెళ్లాడు. కంప తొలగిస్తున్న సమయంలో వీఆర్‌ఏ పెనుగొండయ్య వలంటీర్‌తో వాదనకు దిగాడు. గొడవ పెద్దది కావడంతో వీఆర్‌ఏ కుటుంబ సభ్యులు వలంటీర్, ముళ్లకంప తొలగించేందుకు సాయంగా వచ్చిన వారిపై దాడికి దిగారు. దీంతో ఇరువర్గాలు పరస్పరం దాడులు చేసుకోవడంతో ఇరువర్గాల్లోని వ్యక్తులూ గాయపడ్డారు. దీంతో గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. దాడి ఘటనపై ఇరువర్గాల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

మహిళలకు సత్కారం



మహిళలను సత్కరిస్తున్న పెన్షనర్స్ అసోసియేషన్

కావలి: కావలి తాలూకా పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం కావలిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా జరిగింది. స్థానిక పెన్షనర్స్ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో వివిధ రంగాల్లోఅందిస్తున్న సేవలను గుర్తిస్తూ పలువురు మహిళలను సత్కరించారు. ప్రొఫెసర్ శైలజ, వై. కోటేశ్వరమ్మ, సి.శారద, ఎస్. ప్రభావతి, పద్మావతి, ఉమాశర్మ, ఫాతిమా, జమున, ఖాదర్ బీ తదితరులు సత్కారాన్ని అందుకున్నారు. పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రమణయ్య , సెక్రటరీ సాయిరాంసింగ్ తదితరులు పాల్గొన్నారు.

చరిత్రలో నిలిచిపోయే మెజార్టీనే లక్ష్యం



ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డితో చర్చిస్తున్న మన్నెమాల సుకుమార్‌రెడ్డి

కావలి: కావలి చరిత్రలో నిలిచిపోయే స్థాయిలో ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డికి భారీ మెజార్టీ సాధించడమే లక్ష్యంగా పని చేస్తామని వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత, పార్టీ కందుకూరు నియోజకవర్గ ఎన్నికల పరిశీలకుడు మన్నెమాల సుకుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం పట్టణంలోని మన్నెమాల సుకుమార్‌రెడ్డి నివాసంలో ముఖ్య నాయకులతో కలిసి ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డి కార్యాచరణ దిశగా కీలక అంశాలపై చర్చించారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ తరఫున ఎమ్మెల్యే సునాయాసంగా విజయం సాధించే అవకాశం ఉండడంతో ప్రధానంగా మెజార్టీపైనే దృష్టి సారించాలన్నారు. రామాయపట్నం పోర్టు, జువ్వలదిన్నె హార్బర్‌లతో పాటు నియోజకవర్గంలోని లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాల ద్వారా అత్యధికంగా లబ్ధి చేకూర్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి కావలిని భారీ మెజార్టీని గిఫ్టుగా అందివ్వాలని చర్చించారు. నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి వేణుంబాక విజయసాయిరెడ్డికి కూడా జిల్లాలోనే కావలి నుంచి అత్యధిక మెజారిటీ వచ్చేలా చూడాలని ముఖ్య నాయకులకు సూచించారు. ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందు నుంచే ఈ దిశగా కృషి చేయాలన్నారు.

జనం ఛీకొడుతున్నా సిగ్గులేదు



- మద్దిబోయిన వీర రఘు

బిట్రగుంట: బోగోలు టీడీపీ నాయకులను జనం ఛీకొడుతున్నా సిగ్గులేకుండా ఉత్తరకుమారుని ప్రగల్భాలు పలుకుతున్నారని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మద్దిబోయిన వీరరఘు ఎద్దేవా చేశారు. శుక్రవారం బోగోలులోని పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో రఘు మాట్లాడారు. స్థానిక టీడీపీ నాయకులు విలేకర్ల సమావేశాలు ఏర్పాటు చేసి వైఎస్సార్‌సీపీ నుంచి టీడీపీలోకి వలసలు అంటూ పచ్చ మీడియాలో తప్పుడు ప్రకటనలిస్తున్నారని మండిపడ్డారు. ఉత్తుతి చేర్పులతో సొంత పార్టీ వాళ్లనే మళ్లీ మళ్లీ చేర్చుకుంటూ నాటకాలు ఆడుతున్నారని దుయ్యబట్టారు. ఇటీవల విశ్వనాథరావుపేట పంచాయతీ నుంచి టీడీపీ నాయకులు భారీ సంఖ్యలో వైఎస్సార్‌సీపీలో చేరడంతో టీడీపీ నాయకులు అక్కసు వెళ్లగక్కలేక వాళ్లు తమ పార్టీ నాయకులు కాదని అబద్ధాలాడుతున్నారని మండిపడ్డారు. ఈ సందర్భంగా టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి వచ్చిన వారి టీడీపీ సభ్యత్వాలు, గతంలో టీడీపీ కార్యక్రమాల్లో పాల్గొన్న ఫొటోలతో సహా ప్రదర్శించారు. టీడీపీ నాయకులకు దమ్ము ఉంటే ఒక్క వార్డులో అయినా వైఎస్సార్‌సీపీ కన్నా ఒక్క ఓటు అధికంగా సాధించి చూపించాలని సవాల్ విసిరారు. కనీసం ఆ పార్టీ బోగోలు మండల కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరరావు నివాసం ఉంటున్న 193వ పోలింగ్ బూత్ పరిధిలో లేదా ఆయన ఓటు ఉన్న 191 నంబరు పోలింగ్ కేంద్రంలో అయినా వైఎస్సార్‌సీపీ కన్నా ఒక్క ఓటు అయినా ఎక్కువ సాధించి చూపించాలని సవాల్ చేశారు. సమావేశంలో మండల యువత అధ్యక్షుడు మేకల శ్రీనివాసులు, నాయకులు తుమ్మల రమణయ్యనాయుడు, ఉప్పాల మాచర్ల, సుందర్‌రాజు, మల్లి మోహన్‌రావు, గోపిశెట్టి వెంకయ్య, సూరపనేని శ్రీనివాసులు, నాయబ్ రసూల్, నవాజ్, మన్నన్‌భాషా, షమీవుల్లా, ఆవుల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.